# SIR C R REDDY COLLEGE

(AIDED & AUTONOMOUS)

ELURU - 534 007, W.G. DIST. A.P. INDIA

కందుకూరి వీరేశలింగం శతవర్ధంతి సందర్భంగా

అంతర్జాతీయ సదస్సు International Conference

## సాహిత్యం - సంస్కరణ దృక్పథం

साहित्यस्य संस्करणदृक्पथ: साहित्य-सुधारवादी दृष्टिकोण

14th & 15th December 2018

Sponsored by UGC (Autonomous Grants)



in Association with
Department of Language & Culture, Govt. of A.P.

## భావవీణ ప్రత్యేక సంచిక

International Journal of Telugu, Literary, Culture & Language Study
Special Edition. Vol - II. Dec - 2018
ISSN No. 2456-4702 (UGC approved Journal No. 42500)

Organised by Telugu & Oriental Languages
(Sanskrit & Hindi)

Affiliated to Adikavi Nannaya University, Rajamahendravaram

(THRICE ACCREDITED AT 'A' LEVEL BY NAAC, BENGALURU : COLLEGE WITH POTENTIAL FOR EXCELLENCE)

AN ISO - 9001:2015 CERTIFIED INSTITUTION

ISSN : 2456-4702

UGC Approved Journal No. 42500

# భావవీణ

*International*

# PEER REVIEW RESEARCH JOURNAL

Vol. II (ప్రత్యేక సంచిక) 2018 డిసెంబర్

ప్రత్యేక సంచిక సంపాదకులు

**డా. కొండ రవి**

## అంతర్జాతీయ సదస్సు ప్రత్యేక సంచిక

సంపాదక వర్గం

**కుమారి లంకపల్లి జయశ్రీ**, తెలుగు అధ్యాపకులు
**శ్రీ మేడసాని శ్రీనివాసరావు**, తెలుగు అధ్యాపకులు
**శ్రీ బొట్ట శంకర్**, తెలుగు అధ్యాపకులు
**శ్రీ సంగినీడి రవి కుమార్**, తెలుగు అధ్యాపకులు

## సర్ సి ఆర్ రెడ్డి కళాశాల

**(ఎయిడెడ్ & అటానమస్)**

**ఏలూరు - 534 007, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్**

AFFILIATED TO ADIKAVI NANNAYA UNIVERSITY, RAJAMAHENDRAVARAM
(THRICE ACCREDITED AT 'A' LVEL NAAC, BENGALURU,
COLLEGE WITH POTENTIAL FOR EXCELLENCE)

| | | | |
|---|---|---|---|
| 34. | సమసమాజ నిర్మాణం శ్రీశ్రీ - సంస్కరణ దృష్టి | - డా. సి.హెచ్. వెంకటరాజా రెడ్డి | 124 |
| 35. | త్యాగయ్య కృతుల్లో సంస్కరణ | - డా. జాన్సివాణి | 127 |
| 36. | సమాజ సంస్కరణ కోరుకున్న గబ్బిలం | - డా. గుంటుపల్లి గౌరి | 131 |
| 37. | కవిత్రయ భారతం సార్వకాలిక సంస్కరణలు | - డా. జె.సీతాపతిరావు | 134 |
| 38. | కరుణకుమార 'కొత్త చెప్పులు' కథా సంస్కరణ దృక్పథం | - డా. కె. సురేష్ కుమార్ | 138 |
| 39. | గురజాడ ముత్యాల సరాలు - సంఘసంస్కరణలు | - మంథని శంకరయ్య | 143 |
| 40. | స్త్రీల జీవితాలలో వెలుగులు ప్రసరింపజేసిన మల్లాది సుబ్బమ్మ కాంతి కిరణాలు | - డా. జి. ప్రకాశరావు | 146 |
| 41. | విముక్తి దార్శనికుడు చలం | - డా. కె.వి. శాంత కుమారి | 148 |
| 42. | ఆధునికతకు మరో పేరు మహాకవి గురజాడ వారి కన్యాశుల్కం | - డా. వి. కాంచనమాల | 151 |
| 43. | ప్రజాకవి వేమన కవిత్వం - సంస్కరణదృక్పథం | - డా. జి.వి. ఆనందకుమార్ | 155 |
| 44. | వ్యవహారిక భాషోద్యమం - గిడుగు, గురజాడలు | - డా. గోపవరం పద్మప్రియ | 158 |
| 45. | స్త్రీ పునర్వికాస కారణజన్ముడు కందుకూరి వీరేశలింగం పంతులు | - డా. గొట్టిముక్కల స్వర్ణలత | 161 |
| 46. | తెలుగు సాహిత్యం - సంస్కరణోద్యమంలో అభ్యుదయ కవిత్వం పరిశీలన | - గుంటూరు భాస్కరరావు | 165 |
| 47. | స్త్రీ సంస్కరణకు దీపాలు - శ్రీపాద కథలు | - డా. జదా సుబ్బారావు | 169 |
| 48. | సంఘోద్ధారక చక్రవర్తి - వీరేశలింగం | - డా. జూరెడ్డి నిర్మల | 172 |
| 49. | సంస్కరణవాదిగా మంగిపూడి వేంకటశర్మ | - డా. కె. కరుణశ్రీ | 175 |
| 50. | శతక సాహిత్యం - నీతి శతకాలు, సంఘ సంస్కరణ | - డా. కె. లక్ష్మీనారాయణ | 179 |
| 51. | సంఘ సంస్కరణోద్యమ సాహిత్యం - నేపథ్యం | - కె. మోహన్‌రావు<br>జి. వరకుమారి | 184 |
| 52. | ఆధునిక తెలుగు భాషా సంస్కరణకు నాంది - వ్యావహారిక భాషోద్యమం | - డా. కె. రత్నశేఖర్ | 187 |
| 53. | గురజాడ సాహిత్యం - సంస్కరణ దృక్పథం | - డా. కె. సుజాత | 189 |
| 54. | అలనాటి అల్లసాని సంస్కరణవాద దృక్పథం | - డా. కాకుమాని శ్రీనివాసరావు | 192 |
| 55. | కవిశిరోమణి రావికంటి వసునందన్ వచన కవితలు - సంఘ సంస్కరణ దృక్పథం | - డా. కె.ఆర్.జి. శేషుకుమార్ | 194 |
| 56. | మనోసంస్కరణ దిశగా తెలుగు సాహిత్యం | - డా. కప్పగంతుల మధుసూదన్ | 197 |
| 57. | వేమన - సామాజిక, తాత్విక భూమిక | - డా. కసుకుర్తి ఈశ్వరమ్మ | 207 |
| 58. | దిద్దుబాటు నీతిపద్యాలు - సంస్కరణ దృక్పథం | - శ్రీమతి కొలిపాక అరుణ | 211 |
| 59. | గురజాడ సాహిత్యం - సంస్కరణ దృక్పథం | - ఎం. రమా గీతాదేవి | 214 |
| 60. | సంఘ సంస్కరణ పతాక - గురజాడ | - డా. యం. విజయశ్రీ | 217 |
| 61. | కందుకూరి సంఘ సంస్కరణాదృక్పథం | - డా. మన్నెమోని కృష్ణయ్య | 220 |
| 62. | తెలుగు నాటక రంగంపై సంఘ సంస్కరణోద్యమ ప్రభావం | - ఎన్. శారద | 222 |
| 63. | ప్రహసనాయుధ ధారి - సంస్కరణోద్యమ రవి | - నల్లపనేని విజయలక్ష్మి | 225 |
| 64. | 'మట్టి మనిషి - ఆకాశం'లోని సంస్కరణా దృక్పథం | - శ్రీమతి నెమ్మలూరి భవాని | 229 |
| 65. | భమిడిపాటి వారి 'వద్దంటే పెళ్లి' నాటిక - సంస్కరణ దృక్పథం | - డా. ఒభిన్ని శ్రీహరి | 232 |
| 66. | కన్యాశుల్కం - సంస్కరణ దృక్పథం | - డా. పి. కుమారి నీరజ | 236 |
| 67. | స్త్రీ సంస్కరణవాది - గురజాడ | - పి. ఉషారాణి | 241 |
| 68. | నవతరానికి వెలుగుబాట గురజాడ | - డా. పప్పుల వెంకట రమణ | 244 |
| 69. | వేమన పద్యాలు - సామాజిక ప్రబోధం | - శ్రీ పేర్లి దాసు | 24[illegible] |

# 'కరుణకుమార' 'కొత్త చెప్పులు' కథా సంస్కరణ దృక్పథం'

డా॥ కె॥ సురేష్ కుమార్
తెలుగు అధ్యాపకులు
టి.ఆర్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల
కందుకూరు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్

**కథారచయిత :**

కందుకూరు అనంతం అంటే ఎక్కువ మందికి తలలెఇయకపోవచ్చు గానీ, కరుణ కుమార అంటే పెద్దగా పరిచయం అక్కరలేదు. ప్రసిద్ధ తెలుగు కథ్యా రచయితల్లో వీరొకరు. గురజాడ చూపిన సంస్కరణ బాట్లో కథా వ్యాసంగం కొనసాగించారు. ప్రభుత్వ ఉద్యోగిగా రెవిన్యూ శాఖలో ఉద్యోగం చేస్తునందు వలన అనంతంగారు 'కరుణ కుమార' అనే మారుపేరుతో రచనలు చేశారు. వాస్తవానికి 'కరుణ కుమార' అనే పేరును పెట్టింది వీరి బావగారైన ప్రసిద్ధ చరిత్ర పరిశోధకులు, పండితులు శ్రీ మల్లంపల్లి సోమశేఖర వర్మగానెరు. 1901-1956 వీరి జీవిత కాలం. జీవిక కోసం 'బస్ కండక్టర్'గా నెలకు 10 రూపాయల జీతంతో పది సంవత్సరాలు పనిచేశారు. ఈ కాలంలోనే 'శ్రీరామభక్త నాటక సమాజం' అనే సంస్థను ఏర్పాటు చేసుకొని నాటకాలు వేసినట్లు తెలుస్తుంది. ఆ తర్వాత ప్రభుత్వ రెవిన్యూ శాఖలో చిన్న ఉద్యోగిగా చేరారు. పలు హోదాల్లో, పలు ప్రాంతాల్లో పనిచేశారు. 1956 ఏప్రిల్‌లో పదవీ విరమణ పొందారు. 1956లోనే పరమపదించారు.

వీరి మీద గాంధీజీ, ఉన్నత లక్ష్మీనారాయణ వంటి ప్రముఖుల ప్రభావం ఉంది. ఉద్యోగరీత్యా ఎక్కువకాలం నాటి నెల్లూరు జిల్లాలోని పలుప్రాంతాల్లో పనిచేశారు. ఆయా ప్రాంతాల్లోని మనుషులు, జీవన విధానం, ఆచార్య వ్యవహారాలు భాష, అనేక సంఘటనలు ఆయన స్మృతి పథంలో అలా నిలిచిపోయుంటాయి. వీరి కథల గురించి మధురాంతకం రాజారం గారు - ఏ నేరమూ చెయ్యని పాపానికి కొలువు నుంచి భర్తరపు అయ్యే ఉద్యోగులు గుక్కెడు గంజికి వెరవులేక పళ్ళు ఈల కరచుకొని సొమ్మసల్లి పడిపోయే నిర్భాగ్యులు, జన్మబదనాయం తప్పించుకోవడం కోసం ఇంట బుట్టిన దుక్కిటెద్లను అమ్ముకునే బడుగురైతులు, ఒంట్లో త్రాణ లేకపోయినా జాతికి భయపడి బరువు బండిని లాక్కెళ్ళే బక్కగొడ్లు, ఒళ్ళు దాచుకోవడానికి చింకికోక చాలక చెమటతో మాసిన పాతరవిక కోసం ఊరు ఊరంతా తిరిగి భంగపడే బాలింతలు, మాదుకింద ఆముదం చుక్కని నోచుకొని పసినిసుగులు, ఆనదగిన వస్తువేలేవీ కనిపించకపోయే సరికి పచ్చి చేపల్ని పీక్కుతినే యానాది పిల్లలు, రెక్కల్లో బలంచాలక, సవారీ బరువుకింద నిలవరించుకోలేక రోడ్డుపైన ఈడగిలబడే రిక్షావాలాలు.. ఇలా ఈ జావితానెంత దూరమైనా చెప్పుకుపోవచ్చు. అహకారంతో కూడా అంగబలం, అర్థబలం, అధికారబలం మొదలైన పాదాల కింద గరికపోచల్లె నలిగిపోయిన నిరుపేదల దు:ఖ జీవితాలను పరిశీలించడమే ఆయనకు నిరంతర వ్యాపకమైపోయింది. క్రౌంచపక్షజ, మరణమే ఒక మహాకావ్యానికి దారితీయగా లేనిది, సమాజంలో తనకంటికి కనిపించిన ప్రతి హృదయ విచారక దృశ్యం వెనుక ఒక కథ వుండక పోతుందా ? । అన్నది ఆయనకు జీవుడి వేదనైపోయింది. ఇలా సాహిత్యం ద్వారా సమాజసేవకోసం దీక్షవహించిన కరుణ కుమారగారు తెలుగు వారు 'ప్రేమ్‌చంద్'గా పాఠకులకు అభిమాన పాత్రులు కాగలిగారు" అని అంటారు.

వీరు 1934-35 ప్రాంతాల నుంచి కథలు వ్రాయడం ప్రారంభించారు. వీరి కథలను తీర్చిదిద్దటంలో బావగారైన మల్లంపల్లి సోమశేఖర్ శర్మగారి ప్రోత్సాహం ఉన్నటులష్ట్ర& వీరి కుమారులు కందుకూరు ఉమాశంకరరావు గారు చెప్తారు. పాశ్చాత్య రచయితల కథలు పంపి, వాటిని చదవమని కథా సంవిధానము, నడక, శైలి, ముగింపు ఇత్యాదులను గురించి బావమరుదులిద్దరూ సుదీర్ఘమైన ఉత్తర ప్రత్యుత్తరాలు రాసుకునే వారని శంకరరావు గారు ప్రస్తావిస్తారు. వీరు రాసిన ఎన్నో కథలు నాటి ఉదయిని, భారతి, ఆంధ్రపత్రిక, కిన్నెర, ఆంధ్రజ్యోతి, స్వతంత్ర మొ॥ పత్రికలలో ప్రచురతమయ్యాయి. కొన్ని అప్రకటితాలుగా కాగా విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ వారు ఆచర్యకేతు విశ్వనాధ రెడ్డిగారి సహకారంతో కొన్ని కథలని పుస్తక రూపంలో తెచ్చారు. ఇదులో కొత్త చెప్పుదు, పోలయ్య, పశువుల కొఠం, కయ్యకాలువ, మొక్కుబడి, చలిజ్వరం, సేవాధర్మం, కనువిప్పు, జాకీ గ్రాంధీక భాషావాది, సన్నజీవాలు, టార్చిలైటు, రిక్షావాలా, 512 బిళ్ళల మొలత్రాడు (పెద్దకథ), ఉన్న ఉద్యోగాలు మొ॥న కథలున్నాయి.

వీరు ఎంచుకున్న కథా వస్తువులని పరిశీలిస్తే రచయిత దృక్పథం మనకు స్పష్టంగా తెలుస్తుంది. కొత్త చెప్పులు కథలో గ్రామంలోని పెద్దకులాలకి, మాదిగలకి, పోలయ్య పశువుల కొఠం, కయ్య-కాలువ, పెద్దకులాలు-మాలలకి, జాకీలో యానాదులు ఇట్లా అన్ని కథల్లో రచయిత పీడితుల పక్షం ఉన్నట్లు తెలుస్తుంది.

భారతీయ సమాజం కులం పునాది మీద నడిచేది. పుట్టుకతోనే మనిషి కులం తెలిసిపోతుంది. కులాన్ని బట్టి ఈ దేశంలో మనిషికి విలువ ఉంటుంది. ఏ పనిచేయాలి, ఏ పని చేయకూడదనేనది కులమే నిర్ణయిస్తుంది. బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, అగ్రకులాలుగా గుర్తింపుపొందారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో కాలక్రమంలో కొన్ని శూద్రకులాలు అగ్రకులాలుగా రంగం మీదకి వచ్చాయి. ఉదా॥ ఆంధ్ర దేశంలో కమ్మ, రెడ్డి, వెలమ, కులాలు. కొన్ని వందల సంవత్సరాలుగా భూమిని నమ్ముకుని ఆర్థికంగా నిలదొక్కుకున్నారు. చిన్న చిన్న పదవుల నుంచి పెద్దస్థాయి... రాజ్యాధికారులుగా. సామ్రాజ్య స్థాపకులుగా వీరు ఎదిగారు. ఆధునిక కాలంలో బ్రాహ్మణుల ఆధిపత్యాన్ని ధిక్కరిస్తూ, కొన్ని తావుల సమానంగా కొన్నిచోట్ల పరస్పర సహకారంతో అధికారం చెలియిస్తూ వస్తున్నారు.

'కరుణ కుమార' కథాకాలం నాటికి పల్లెల్లో కులకట్టుబాట్లు గట్టిగానే ఉన్నాయి. అయితే 1936 నాటికి దేశాన్ని ఆంగ్లేయులు పరిపాలిస్తూ ఉండటం. దేశ కోసం దేశీయుల పోరాటాలు చేయడం ఉంది. ఆంగ్లేయులు క్రైస్తవ స్వతంత్ర మతాన్నుయాయులు. అలాగే న్యాయ, పోలీసు వ్యవస్థలు వారి పద్ధతిలో ఏర్పరచారు. చదువు కోసం విద్యాలయాలు పెట్టారు. దేశీలయుని క్రైస్తవంలోకి లాగటానికి ఎప్పటినుంచో ప్రయత్నాలు ముమ్మరం చేసేఉన్నారు. ఈ క్రమంలో 'చార్జీ'లు కట్టిస్తున్నారు. అంత్యజులు, అంటరాని వాళ్ళు, హరిజనులు, పంచములు ఇత్యాది పేర్లతో పిలవబడే కిందికులాలైన మాదిగలు, మాలలు మొదలుకొని కమ్మ, రెడ్డి, బ్రాహ్మణ మొ॥న అగ్రకులాలు కూడా క్రైస్తవంలోకి వెళ్ళారు. ప్రభువుల పాలన అంటే భక్తి లేకున్నా భయం మాత్రం ఉంది.

కరుణకుమార ఈ కొత్త చెప్పులు (1936) కథ వ్రాసే నాటిఏకే 'చెప్పులు' పేరుతో మూడు కథలు వచ్చాయి 1934లో శ్రీపాద 'ఇలాంటి తవ్వాయి వస్తే' అనే కథని తీసుకొచ్చారు. అయితే వృత్తిరీత్యా నెల్లూరు జిల్లాలోని అనేక గ్రామల్లో నిరంతరం తిరుగుతూ ఉండిన అనుభవం వీరిది ప్రత్యక్షంగా ఎంతో అనుభవం గడించిన వైనం వీరిది. వీటన్నిటితోపాటు సామాజిక స్పృహ, మానవత్వం ఉన్న మనిషి వీరు, అనుభవాలని కథలుగా మలిచే నేర్పు సంతరించుకున్నారు. అందుకే వీరి కథా వస్తువు పీడితులు అయ్యారు.

కొత్తచెప్పులు కథ : 1936లో రాసిన కథ. ఈ కథలో చిన్నపరెడ్డి, మాదిగ ఆదిగాడి పెళ్ళాం నరిసి ముఖ్యపాత్రలు. అర్ధబలం, అంగుబలం, వీటికి తోడు ముఖ్యమైనది కులబలం ఉన్నవాడు చిన్నపరెడ్డి. ఊళ్లో దేనికైనా చిన్నపరెడ్డి మాటకి తిరుగులేదు. గ్రామంలోని సివిల్, క్రిమినల్ అధికారాలన్నీ, చిన్నపరెడ్డి స్వాధీనపెట్టుకుని అమలు జరుపుతూ వచ్చాడు. అతని మాటంటే సుగ్రీవాజ్ఞా, అతడంటే సింహస్వప్నమూ అయింది అలగా జనానికి ఆఖరుకు అతని పలుకుబడి – అతదు నందంటే నందీ, పందంటే పందినీ. ఎప్పుడు ఏం తెచ్చి నెత్తిమీద పెడతాడో అని బీదలంతా హడలి జీవిస్తున్నారు" అని చిన్నపరెడ్డి ప్రభావాన్ని, స్వభావాన్ని వివరిస్తాడు. ఇటువంటి చిన్నపరెడ్డి మాదిగకుల పెద్ద ఆదిగాడి భార్య నరిసి చావుకు కారణమౌతాడు. మాదిగలు ఏం చేశారు, చివరికి చిన్నపరెడ్డికి ఏం జరిగిందనేది కథ. ఈ కథను చెప్పటానికి అల్లుకొన్న సన్నివేశాలు అన్నీ సహజంగా ఉంటాయి. రచయిత ఏదైనా ఊరిలో నిజంగా జరిగిన సంఘటనలని మనకు చెబుతున్నాడా అనిపిస్తుంది.

చిన్నపరెడ్డి చెప్పుల్లో ఒకటి కుక్క ఎత్తుకెళ్ళి కొరికేయడం కొత్త చెప్పుల అవసరం ఏర్పడటం, పెద్ద మాదిగ భార్య నరిసికి కొత్త చెప్పులు తెమ్మనడం, వారం రోజులన్న మనిషి ఎనిమిదోరోజు రావడం, రెడ్డికి తీవ్రమైన ఆగ్రహం రావడం ఆవేశంలో నరిసిని కర్రతో కొట్టడం, ఆమె చావడం, శవాన్ని దొడ్లోకి చేర్చటం ఇంట్లో ఆడవాళ్ళని గమ్మునుండమనడం, నరిసి ఇద్దరు పిల్లలు తల్లికోసం రావడం వాళ్ళని తిప్పి పంపడం, రెడ్డి పడే సంఘర్షణ, జీవగాళ్ళైన ముతరాబోళ్ళకి డబ్బాశ చూపి శవాన్ని ఊరి బయట దొరువులో వేయంచడం, తెల్లారి ఊరికి విషయం తెలియటం, పోలీసులు రావడం, రెడ్డి తెలివిగా పోలీసుల్ని కొనేయడం, మునసబుతో మంతనాలు మాదిగల ఆక్రోశం, కేసుమాఫీ చేయించుకోవడం, ఆ తర్వాత కొత్త చెప్పులు తొడుక్కుంటే ఆముదం సరిగా పపట్టించకపోవడం వలన పుళ్ళు పడటం, రెడ్డి ఎద్దు చావటం, దాన్ని తీసేయకుండా మాదిగలు నిరసన తెలపటం, మునసబు మంతనాలు గ్రామంలోని కులపెద్దలతోర మేం తీయమనడం, అన్నీ సక్రమంగా జరగడం లేదు మాకు అన్యాయం జరుగుతున్నప్పుడు ఈ కట్టుబాట్లు, శాస్త్రాలు ఏమయ్యాయని ప్రశ్నించడం. మాదిగలని ఏం చేయలేక ఊళ్లో

వ్యకులాలు, సన్నకులాలు, అలగాజనం చేరి చచ్చిన ఎద్దుని పూడ్చేయటం, 'మాదిగల పంతం, ఊరివాళ్ళ ఆగ్రహం, మాదిగల క్షేమం చేయమని మాలలు, ఇతర భిన్న కులాలు అనడం, చిన్నపరెడ్డి కాలి కురుపు పెద్దదవడం, చిట్కా వైద్యాలు కాదని ఆస్పత్రికి వెళ్ళటం. కాలు తీయాల్సి రావడం, చివరికి మరణం... ఇట్లా ఎన్నో సన్నివేశాలు. ఏదీ అతికించినట్లు, కల్పించినట్లు ఉండదు ఈ కథలో ఆనటి వ్యవస్థ సమగ్ర స్వరూపాన్ని సహజంగా మన ముందుంచుతాడు. ఎత్తుగడలో నడకలో, ముగింపులో ఆద్యంతం ఉత్సుకత ఉంటుంది. పాత్రల చిత్రణలో, ముఖ్యంగా భాష వ్యావహారికం, అదీ నెల్లూరి ప్రాంత మండలికంలో ఎన్నో పల్లె పలుకుబడులని పాత్రోచితంగా పలికిస్తారు. ముందుగా చెప్పినట్లు చిన్నపరెడ్డి దురహంకారి, తన దురహంకారంతో నరిసి చావుకి కారణమౌతాడు. మనిషి ఏ స్థాయిలో ఉన్నా, ఎన్ని పొరలు మనసుకి, కళ్ళకి అలుముకున్నా మానాభిమానాలు, ప్రేమ, పగ, మానవత్వం మొ॥ సహజాతాలుంటాయి. చిన్నపరెడ్డి నరిసిని ఆవేశంలో చంపేస్తాడు. ఆవేశం తగ్గిన తర్వాత జరిగిన దాన్ని సరిచేసుకోవాలనుకుంటాడు. తప్ప పశ్చాత్తాపం ఉండదు. అయితే నరిసి పిల్లలు "అయ్యా" మా అమ్మ మీ కాడికి చెప్పులు తెచ్చిందే ఏడబోయిందీ?" అని అడిగినప్పుడు చిన్నపరెడ్డి ఏ మాత్రం తొణకూ బెణుకూ లేకుండా తన సహజ ధోరణిలో వాళ్ళకి సమాధానం ఇవ్వొచ్చు కానీ, రెడ్డిలో 'మనిషి' ఉన్నాడు. మంచీ చెడు చెప్పగలిగే మనిషి ఉన్నాడు అందుకే చేసిన ఘోరానికి బాధపడుతున్నాడు, పశ్చాత్తాపపడుతున్నాడు. ఇటువంటి మనిషి కులం, అధికారం, అర్థబలం మొ॥ వాటితో సంబంధం లేకుండా ప్రతి మనిషిలో ఉంటాడు. రచయిత చదివే పాఠకుడికి ఆ స్పృహ కలిగేలా చేస్తాడు. మునసబుకీ ఈ సంగతి తెలుసు. అందుకే మొట్టమొదట చిన్నపరెడ్డి చేసినదంతా దుర్మార్గం అని తన బంధువు అయిన మునసుబుకీ తెలుసు అంటాడు. లోకం నోరు మూయడానికి మూకుడేది' అన్నట్లు ఊరందరికీ తెలుసు. ఇటువంటి విషయాల్లో అన్నీ వున్నవాళ్ళు ఎటువంటి ప్రయత్నాలు చేస్తారో చిన్నపరెడ్డి తదితరులు అదే చేస్తారు.

చట్టం పదునైందే అధికారులు చురుకుగలవారే కాని అమ్ముడుపోతారు. న్యాయంవైపు గాక అన్యాయానికి కొమ్ముకాస్తారు. ఈ విషయాలని గురించి "ఒక సబినస్పెక్టరూ, ఒక సార్జెంటూ, ఇద్దరు కానిస్టేబుళ్ళూ వచ్చారు. గ్రామంలో అడుగు పెట్టీ పెట్టంగానే పసిగట్టారు సంగతి వారి ముక్కికి కమ్మంగా తగిలింది వాసన. అసలే పాముచెవెలయ్యే వాళ్ళవి అందులోనూ ఇసుకలో నుంచి కూడా నూనె పిండగల చాతురీ ధురీణులు వాళ్ళు. ఘటనా ఘటన సమర్థులు. ఇకనేం రొట్టె విరిగి నేతిలో పడినట్టయింది. ఇక సవాలక్ష గ్రంథం జరిగించవచ్చు. సబినస్పెక్టరూ బాగా సార్వీసుగల చెయ్యి బహుబింకంగానూ, బెట్టుగానూ నడిపాడు గ్రంథం" అని పోలీసుల నైజం తెలుపుతాడు. ఊరిలో పెద్దలు కడుపునొప్పి తాళలేక ఊరి గమిడి దొరువులోపడి ఆత్మహత్య చేసుకుందంటారు.

అంతా కూడబలుకున్నదే కాబట్టి అనుమానాలేమీ లేనందువలన శవాన్ని డాక్టరు పరీక్షకి పంపాల్సిన పనిలేదని శవాన్ని పోలీసులు మాదిగలకి అందచేస్తారు.

పై కులాల, అధికారుల తీరు ఇట్లా ఉంటే ఊళ్ళోని మిగతా కులాల తీరు గురించి చూద్దాం. యానాదులు : నరిసి శవాన్ని గుమ్మదగ్గర నుంచి దొడ్లోకి తీసుకురావడానికి సంగతంతా విని "నావల్ల కాదమ్మా ఈ పని" అని ఊరిబయట తన గుడిసెకాడికి పేరేం తీసిందని". డబ్బుకోసం ముత్రాసోళ్ళు శవాన్ని ఊరి చెరువులో పారేయడానికి ఒప్పుకుంటారు.

మాలలు- మాదిగ వాళ్ళు చేయవలసిన పనిని మమ్మల్ని చెయ్యమంటారేదయ్యా?" అని అంటారు. అలాగే పంచాయితీ చేయడానికొచ్చిన సభాపతి వేదాంతం సుబ్బావధాని - "చెప్పడానికేముంది ? వర్ణాశ్రమ ధర్మాలకు తలవెంట్రుక వాసి కూడా లోపం రావడానికి వీలు లేదు. ఎవరెవరి కులవృత్తులు వారు వారు సశాస్త్రీయంగా చేసుకోవడమే కర్తవ్యమని ధర్మశాస్త్రం చెపుతున్న"దని శెలవిస్తారు.

చిన్నపరెడ్డికి కావలసిన బంధుగణమంతా - "ఈ దెబ్బతో చూడు, మాదిగవాళ్ళని రూపుమాపుతామని కోపంతో గంతులేస్తారు. ఈ విదంగా ఊరిలో ఒక సంఘటన జరిగినపుడు ఆ ఊరిలోని వారి ఆలోచనలు ఈ కులవ్యవస్థకలు లోబడే ఉంటాయని, మానవత్వంతో ఆలోచించే స్థాయికి ఈ సమాజం ఎదగలేదని సమాజ నిజస్వరూపాన్ని విశదపరుస్తాడు. ఇక్కడ ఒక్కోకులం వారి ఆలోచనలు చెప్పేటప్పుడు మనుషులుగా కాకుండా, కులంగా ఆలోచిస్తారు. కులానికి కూడా స్వభావం ఉంటుందని గుర్తుచేస్తాడు. మాటలు మాదిగల పని మమ్మల్ని చెయ్యమంటారేందయ్యా' అని నోట్లో మాట నోట్లో ఉండగానే వెళ్ళిపోవడం బ్రాహ్మలు ఎవరి కులవృత్తులు వారు చెయ్యాల్సిందే అనటం, రెడ్లు ఎందుకు చెయ్యరో మాదిగల అంతు చూద్దాం అనడం, యానాదులు ఈ ఊరి గొడవల నుండి మాకెందుకని దూరంగా పారిపోవడం ఆయా కుల సమాజాల్లో పేరుకుపోయిన సామూహిక స్వభావాన్ని తెలియజేస్తాడు.

ఈ క్రమంలో చూస్తే మాదిగల స్వభావం గురించి పల్లెల్లో కొన్ని నానుడులున్నాయి. ఇటువంటివి కరుణ కుమార స్పష్టంగా పట్టుకున్నారు. ఇటువంటివి కథకుని నిశిత పరిశీలనాశక్తిని తెలియజేస్తాయి. మాదిగల విషయంలో చూస్తే "అందులో అతని పట్టు పట్టారంటటే అతి మూర్ఖపు పట్టువాళ్ళది. హఠం పట్టితే త్రిమూర్తులు దిగివచ్చినా ససేమిరా అనే రకం॥ అందుకే చిన్నపరెడ్డి కోరిన మీదట మునసబు గ్రామ చావిడిలో సభ చేయిస్తాడు. సభకి పెద్దలందరూ వస్తారు. సభాపతి వేదాంతం సుబ్బావధాని, రంగయ్యశెట్టి, రెడ్లు, చాకలి, మంగలి, కమ్మరి వగైరా ఇతర పనివాళ్ళందరూ వస్తారు. వాస్తవ అధికారం రెడ్లు, వెలమలు, కమ్మ, రాజులు ఇలాంటి వారిది. అయినా బ్రహ్మల అధికారం తగ్గలేదు. బ్రాహ్మలు లేకుండా ఏ కార్యం జరపని స్థితి ఇది వాస్తవం. దౌర్జన్యం ద్వారా ఒక పని చేయించడానికి వీలుకానప్పుడు మతం, శాస్త్రం అంటూ కట్టడి చేసి అధికారులను, హక్కులను స్థిరం చేసుకుంటూ వచ్చారు చరిత్రలో అది అటువంటి పద్ధతి సమాజంలో నరనరాన జీర్ణించుకుపోయింది. ఇటువంటి పన్నాగాల గురించి తెలియజేసే సన్నివేశం. కథలో మాదిగలు మాట వినడం లేదు. దారికి రావడం లేదు – పెద్దలు ఊరివారితో సమావేశమయ్యారు. అప్పుడు "సభలో ధర్మసందేహాలు చాలా బయలుదేరినవి" ఇట్లాంటి ఘట్టాలలో చిక్కు వచ్చినప్పుడు ధర్మశాస్త్రాలు ఏం చేయవలసిందని చెప్పుతున్నవో శెలవివ్వవలసిందని అవధాని గారిని సభవారు ప్రశ్నించారు.

రచయిత ఇటువంటి సన్నివేశాల్ని కల్పించడం వెనుక పీడకులంతా ఒకే వైపు చేరతారు. కాబట్టి పీడితుల చైతన్యవంతులు కావాలి అనే స్పృహను కలిగించటం కోసం అనిపిస్తుంది. లేదంటే 1930–40 దశకంలో అంటరాని కులాల్లో పెద్దకులాలకు ఎదరు తిరగాలనేంత ధైర్యం లేదు. ఉన్నా తక్కువ, ఎందుకంటే ఆర్థికంగా నిలదొక్కుకుని, సామాజికంగా ఉన్నతహోదా, గౌరవం అనుభవిస్తూ సాంస్కృతికంగా గొప్పవారమంటూ, రాజకీయ రంగంలోనూ, నాటి కాంగ్రెస్‌లోనూ పలు హోదాల్లో పని చేస్తున్న వారిలో బ్రాహ్మలు, మిగతా పెద్ద కులాలు వారే ఉన్నారు వారిలోనే అంటరాని వారి పట్ల చిన్నచూపు ఉంది. ఉదా॥ దేశభక్త కొండా వెంకటప్పయ్య లాంటి వాళ్ళు 'నా బావి నుంచి అంటరాని వారిని నీళ్ళు తోడుకోనివ్వను' అని ఖరాఖండిగా చెప్పారు. తిలక్ లాంటి వాళ్ళు సింఘిక సంస్కరణలకి ఆమడదూరం ఉన్నారు. ఎవరో కందుకూరి, ఉన్నవలాంటి ఒకరిద్దరు తప్ప.

ఇలాంటి వాస్తవ పరిస్థితులునా&ని రచయిత సంస్కరణాభిలాషి, మానవతావాధి, అదీగాక మాదిగల నైజం, మందకొడిగా ఉండటం, సూటిగా ఉండటం అందుకే కథలో సంభాషణ

మునసబు : అవును స్వామీ ఇప్పుడు మాదిగలు వాళ్ళ పని వాళ్ళు చేయడానికి నిరాకరించారు గదా. గ్రామంలో ఆ పశువు అట&ఆల కుళ్ళిపోవలసిందేనా ?

అవధాని : వాళ్ళ పని వాళ్ళు చేయడం లేదనడానికి మాదిగల ఇష్టమేనా ఏమిటి ? అట్లాంటి అధికారాలు ఏమీ వాళ్ళుకు లేవు.

మాదిగకులపెద్ద : దణ్ణం పెట్టి చెప్పుతా సామీ ! భామ్మర్లందరూ వారి పనులు వారు చక్కంగా చేస్తుండరా అంటా !

అవధాని : అధిక ప్రసంగం చేయబోకు, బ్రాహ్మణుడు ఏమిచేసినా తప్పులేదని ధర్మశాస్త్రాలు ఘోషిస్తున్నవి.

మునసబు : ఈ వాదనకేమి గాని అవధాని గారూ ! ఇప్పట్లో మనం చేయతగ్గదేముందో తమరు శెలవివ్వాలి.

అవధాని : చెప్పానుగా, ఆ పశువును మాదిగవాళ్ళే యెత్తిపారవేసి తీరవలె.

మాదిగ : "ఎందుకు సామి ! తమరిట్లా శెలవిస్తారు? పెద్ద పెద్ద అసాములందరూ చేరి మమ్మల్ని ప్రాణాలతో బతకనివ్వకుండా చేశారు. ఒక్కపూట చెప్పులు తేవడం ఆలస్యమైందని చిన్నపరెడ్డిగారు ఆడదాని ప్రాణం తీసేశారు. ఏమో మాదిగోళ్ళంటే అంత అలుసుగా వున్నారు కాబోలు మీ అందరకంటే మా మాదిగోళ్ల యినాం భూములన్నీ సర్కారులో కలిసిపోతూ వుంటే మీరందరూ ఏం చేశారు. సామి ! గ్రామానికి మాదిగవాడు పనికిరాడా ? చాకలోడికీ, మంగలోడికీ, కుమ్మరోడికీ, కమ్మరోడికీ అందరికీ మాన్యాలు ఉంచి మాదిగోళ్ళకి మాత్రం ఎందుకు లేకుండా చెయ్యాలి సామీ। మేం చేయలేము సామీ ఈ చాకిరీలు తమరిష్టం వచ్చినోళ్ళ చేత చేయించుకోండి" అని సూటిగా మాట్లాడతాడు. అవధానితో సహా అందరూ నిశ్చేష్టులవుతారు.

తమదాకా వచ్చేటప్పటికి పూర్వపు కట్టుబాట్లు ఇప్పుడు లేవు. కాలం అంతా మారిపోయింది అని కట్టుబాట్ల గురించి మాట్లాడుకుంటారు. ఎద్దు సమస్యని పరిష్కరించుకున్నా, జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలనే తలపు ఊరిలో ఏ కులానికి కలగదు. అందుకే రచయిత ఇచ్చిన ముగింపులో రెండంశాలు కనిపిస్తాయి. ఒకటి సమస్య ఉన్నవాళ్ళే సంప్రదించాలి అని. ఈ కోణంలో చూస్తే ఈ కథలో పీడితులైన మాదిగలు స్పందించిన తీరు ఒక పరిష్కారం ప్రధాన పరిష్కారం కాగా రెండోదిగా మనకు కనిపించేది దైవఘటనగా అనిపించడం ఇదెలా అంటే చిన్నరెడ్డి కాలుకి కొత్త చెప్పుల వలన అయిన గాయం పుళ్ళుపడి మధుమేహం వలన కాలు తీసేయాల్సిన స్థితి నుండి చివరికి ప్రాణం పోయే దశకి చేరటం. మనుషులకి పాపభీతి ఉండాలనేది రచయిత దృక్పథంగా కనిపిస్తుంది.

ఈ విధంగా వస్తువుని ఎంచుకోవడం దగ్గర నుంచి పాత్రల పరిచయం కథనంలో పాఠకులని తాదాత్మ్యం చెందేలా చేసి రసానుబూతి కలిగించడంలో విజయం సాధించారు. ప్రతి పాత్ర మానసిక భావోద్వేగాలను ముఖ్యంగా చిన్నపరెడ్డిది, మాదిగకుల పెద్దలది చక్కగా పండించారు.

**ఉదా :**

చెప్పులు అనుకున్న సమయానికి తీసుకురానందుకు చిన్నపరెడ్డికి కోపం నసాలానికి అటుకుంటుంది. ఈ సన్నివేశం కథలో ముఖ్యమైనది. ముఖ్యమైన మలుపుకి కారణమైంది. దాన్ని గురించి రచయిత నరిసి చెప్పులు తీసుకువస్తానని చెప్పిన గడువు దాటిపోయి సెకండ్లూ, నిముషాలు, గంటలూ గడిచిన కొద్దీ గడిచిపోతూ వున్నవని తలచుకొన్న కొద్దీ చిన్నపరెడ్డికి లోపల కుతకుతపుట్టి ఉడుకు ప్రజ్వలిస్తోంది. చిరుచెమటలు పోసనవి. ఆడదానికంత నిర్లక్ష్యమా అనుకొన్నాడు. ఇట్లా ఆటలు సాగనిరస్తే తన సంగతేం కావాలనుకున్నాడు" అప్పుడే మధ్యాహ్నం అన్నం కుప్పనూర్పిళ్ళు ఉండటం వలన అత్యవసరంగా పొలం ఎండలో వెళ్ళాల్సి రావడం తటస్థించింది. అయితే చెప్పులు లేకపోవడం వలన ఎందుకు వెళ్ళలేని పరిస్థితి వచ్చింది. ఊరిలో మోతుబరి, పెద్దమనిషి, తన కనుసన్నల్లో అంతా నడుస్తుండటం జరుగుతూ వస్తుంది. మాదిగలు నా మాటలను లక్ష్యపెట్టరా ? తీసుకువస్తానన్న సమయానికి చెప్పులు ఎందుకు తీసుకురాలేదు. నిర్లక్ష్యమా.. ఇటువంటి ఉద్రేకపూరిత ఆలోచనలు చేస్తూ ఉండటం, అప్పుదు అన్నం తిని ఉండటం, ఎండ ఎక్కువగా ఉండటం వలన అతనికి చిరుచెమటలు పోసినవి అంటారు. పాత్రచిత్రణ, స్వభావ చిత్రణలో వారి మనస్తత్వాలు, సహజ వాతావరణం సహజంగా కలిసిపోవటం చేస్తాడు.

అలాగే భూషలో - సంతన లేదు గదా, గుడిసె కాడికి పేరేంటీసింది, రేపటేళనంగా, దొరువు, దొర్వు, సంధాని జరిగిపోయింది, 'పరిశపారిపోయి' 'తలని తల్లికడుపుకాల' తలమనిషి, గద్దుబారింది, తాడు పారేటట్టు, తాడు బిగుసుకొన్నది. ఇలాంటి పదాలు చాలనే కనిపిస్తాయి. ఈ విధంగా ఆనాటి వ్యవస్‌లో కనిపించే పలు అంవాలని ప్రతిభావంతంగా మలచిన తెలుగు కథకుల్లో కరుణకుమార ఎంచదగిన వారు.

**ఉపయుక్తగ్రంథాలు :**

కరుణకుమార కథలు - కరుణకుమార, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
కథానిక స్వరూప స్వభావాలు - దక్షిణామూర్తి పోరంకి
రజిత రంజని - రంజని ప్రచురణలు
తెలుగు కథకులు - కథనరీతులు (మొదటి సంపుటం) విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్